@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం, 22 నవంబర్ 2023 | పేజీలు: 04





## కాంగ్రెస్ పాలనలో కష్టాలను మరువొద్దు

### బీఆర్ఎస్ పాలనలో రైతులు బాగు

- మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తాం..
- మధిరకు భట్టి విక్రమార్క ఏం చేసిండని ఓట్లు అడుగున్నడు..
- మధిర ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్..

నేటి ఫోకస్ న్యూస్, మధిర-నవంబర్21:

దళిత బిడ్డలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దు.. మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏం లేదు అని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఇంచు అయినా కేసీఆర్‌దే. ప్రతి ఇంచు బాగు పడాల్సిందే అని స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని లింగాల కమల్ రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు. మధిర చైతన్యం వంతమైన ప్రాంతం.. మీరంతా ఆలోచించాలి. గతంలో మధిరలో బీఆర్ఎస్ పార్టీని రెండు సార్లు గెలిపించలేదు. అయినా మీ మీద అలగలేదు. ఎందుకంటే ఈ మధిర నాది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఇంచు మిగతా 2లో..

## గడీల పాలనా.. ఇందిరమ్మ రాజ్యమా?

### ప్రజలు తేల్చుకోవాలి: రేవంత్‌రెడ్డి

- పాలమూరు ప్రజల కష్టాలు ఎప్పుడు తీరేను?
- కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి
- బీఆర్ఎస్‌ను గద్దె దించేందుకు ప్రజలు చీమలదండులై బారులు తీరిండ్రు
- మీ నల్లమల్ల ముద్దుబిడ్డలను ఆశీర్వదించి గెలిపించండి
- 50వేల మెజార్టీతో చిక్కుడు వంశీకృష్ణను గెలిపించుకోవాలి: రేవంత్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 21:

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి ప్రజలను పెండిపి చేస్తూ రాజ్యమేలుతున్న కెసిఆర్ గడీల పాలన కావాలా.. లేదా ఇందిరమ్మ రాజ్యం కావాలా.. అంటూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్యామ్స్ ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టి పి సి సి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యాడు. విజయ బెరీ బహిరంగ సభకు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు నలుమూలల నుండి వేలాదిగా తరలి రావడంతో అచ్చంపేట పట్టణం కాంగ్రెస్ బ్యానర్లతో జన ప్రభంజనం తరలివచ్చారు. లింగాల, ఉప్పునుంతల, మిగతా 2లో..





## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 50ఏళ్లు వెనక్కి

- ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దు
- దిల్లీ గద్దల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి
- అసైన్డ్ భూముల రైతులకు హక్కులు..
- దుబ్బాక కార్నర్ మీటింగ్‌లో మంత్రి కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, దుబ్బాక-నవంబర్21:

కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అధికారం ఇస్తే.. 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావ గొట్టారని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఆ పార్టీకి మరోసారి అవకాశమిస్తే.. మళ్లీ 50 ఏళ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దని.. అందరం ఒక్కటై దిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మిగతా 2లో..



## కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమవ్వుడు ఖాయం

- బీఆర్ఎస్ పాలనలోనే హుస్నాబాద్ అభివృద్ధి
- కేసీఆర్ వచ్చాక ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు
- హుస్నాబాద్ రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు

నేటి ఫోకస్ న్యూస్, హుస్నాబాద్-నవంబర్21:

ఎన్నికలకు తక్కువ సమయం ఉండడంతో రాష్ట్రంలో ప్రధాన పార్టీలు ప్రచార జోరును పెంచాయి. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. అధికార ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపుతున్నాయి. 10 ఏళ్ల అభివృద్ధినే అస్త్రంగా చేసుకుని బీఆర్ఎస్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, మిగతా 2లో..



## తొమ్మిదేళ్ల పాలనలో వేలకోట్ల అప్పులు

- రాష్ట్రాన్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారు
- బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారు
- రాష్ట్రం విభజన సమయంలో ధనిక రాష్ట్రంగా తెలంగాణ
- తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదు
- మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో నిర్మలా సీతారామన్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్21:

కేసీఆర్ బంగారు తెలంగాణ అని చెబుతూ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె మంగళవారం మిగతా 2లో..


## అసెంబ్లీ పోరుకు సర్వం సిద్ధం

- లెక్కింపు కేంద్రాల్లో భారీగా భద్రతా ఏర్పాట్లు
- కొనసాగుతున్న వృద్ధుల, వికలాంగుల పోస్టల్ ఓటింగ్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్21:

తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం లెక్కింపునకు సంబంధించి ఇప్పటి నుంచే సర్వం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 49 లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే పనులు స్టార్ట్ చేసింది ఈసీ. హైదరాబాద్ మహానగరంలో అత్యధికంగా మిగతా 2లో..





ఫోకస్ న్యూస్
బుధవారం, 22 నవంబర్, 2023

# గడీలా పాలనా.. ఇందిరమ్మ రాజ్యమా?





(మొదటి పేజీ తరువాయి..)

అచ్చంపేట, అమ్రాబాద్ రహదారుల నుండి వేలాదిగా తండోపతండాలుగా బహిరంగ సభకు తరలి రావడం జరిగింది. ప్రధాన రహదారి మార్గం వెంట బ్రాండు భజంత్రీలతో, డబ్బులు, టపాసులు పేల్చుకుంటూ సభకు తల్లి వచ్చారు. సభ ప్రాంగణం మొత్తం జనసంద్రంతో టిక్కిరిసిపోయింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హెలికాప్టర్పై సభా ప్రాంగణం చేరుకోవడం తో ఒక్కసారి జన సందోహం మధ్య రేవంత్ రెడ్డి జిందాబాద్, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జిందాబాద్ అంటూ కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పలువులు ముఖ్య నేతలు రాష్ట్ర అధ్యక్షుడికి పూలమాలలు వేసి సన్మానించారు. తధానంతరం ప్రజలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....... నా పాలమూరు జిల్లా కరువు కాటకాలతో వలసల బ్రతుకులు నేటికీ ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పదేళ్లు అయినా వలసలను నివారించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. నా పాలమూరు వలస బిడ్డల పేరుతో వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కెసిఆర్ గడీల రాజ్యం అంతం కావడానికి తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలికే రోజులు మరికొన్ని రోజులే ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ఆనాడు ప్రాజెక్టులు, సంక్షేమ ఫలాలు ఒక రూపకల్పముతో ముందుకు తీసుకుపోయిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఇంద్రమ్మ రాజ్యం తోనే మన బ్రతుకులు మారుతావని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనలో వేలకోట్ల రూపాయలు దండుకుని రాజ్యమేలుతున్నారని విమర్శించారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రాణమిచ్చే సమయుక్తులైన వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా అన్నారు. ఈనెల 30వ. తేదీన నల్లమల్ల నియోజకవర్గ ప్రజలు డాక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థిని 50 వేల మెజారిటీతో గెలిపించి తీరాలని ఓటరు మహాశయులను కోరారు. ప్రజలకు మంచి రోజులు వచ్చే కాలం మరి కొన్ని రోజులే ఉందన్నారు. వచ్చేనెల డిసెంబర్ 9వ. తేదీన ఎల్బీ స్టేడియంలో మీ ఆధార అభిమానాలు, కేరింతలు ఆరోజు చూపించాలన్నారు. మీ ఉత్సాహం చూస్తుంటే ఆనాడు పీర్ల పండుగ లో గంతులు, కేరింతలు కొడుతున్నట్టుగా గుర్తుకొస్తున్నాయన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజలను మాయల గారితో మభ్యపెట్టి రాజభోగాలు అనుభవిస్తున్నారని యాద్దేవా వచ్చేశాడు. ఈ ప్రాంతంలో ఒక పనికిమాలిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు..... ఓ రౌడీ... గుండాల వివరిస్తూన్న తీరుపై ప్రజలు విస్మరిస్తున్నారన్నారు. మీ అమూల్యమైన ఓటు హక్కు ద్వారా గువ్వల బాలరాజు..... గువ్వ.... గుయ్యి మనెలా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. నల్లమల్ల ముద్దుబిడ్డల మైన మమ్ములను ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మీ ప్రాంత వాసిని నాకు ఈ గొప్ప అవకాశం రావడం పట్ల మన ప్రాంతం సస్యశ్యామల చేసింది అన్నారు. పాలమూరు బిడ్డలను అన్ని రంగాలలో వెనకడుగు పట్టించిన ఘనత బీఆర్ఎస్ అన్నారు. నల్లమల్ల ప్రాంత వాసులకు నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిపడ్డారు. బంజారా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చేసింది లేక వలసల బాట పడుతున్నారు అన్నారు. ఆదివాసి బిడ్డలను అక్కున చేర్చుకోవచిన ప్రభుత్వం గుడాలలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ వచ్చిన పాపాన పోలేదని విమర్శల అస్త్రం కురిపించాడు. గడిల పాలంలో కెసిఆర్ కుటుంబం రాజ్యమేలుతుందన్నరు. దొరల రాజ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 18 వేల బార్లు, 62,000 బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలపై మొదటి సంతకం పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈనెల 30వ. తేదీన గడీల రాజవ్వకు స్వస్తి పలికి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి మాట్లాడుతూ...... అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ విజయ దంక మోగిస్తుందని ఈ ఈ విజయ పేరు మీటింగ్ వేదిక నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీములు ప్రజలకు దరిచేరుతాయన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను గెలిపించి, బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని వచ్చిన ప్రజానీకానికి తెలిపారు.

అచ్చంపేట అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.......

నా బలం.... నా బలగం.... అంత నా నియోజకవర్గ ప్రజలేనని సభ ముఖంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న గువ్వల బాలరాజు కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు రేపుతున్నారని మండిపడ్డారు. ఉద్యోగులను తన మాట వినకుంటే భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ, గుండా బాలరాజు పై ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరాలన్నారు. అవినీతి పాలన ఎవరు చేస్తుంద్రు సిసి పుటేజీల ద్వారా గుర్తించాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రవాణా అక్రమ కేసులు మోపుతూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన రాష్ట్ర టి పి సిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హయాంలో జిల్లా, నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి, చారకొండ వెంకటేష్, బాలాజీ సింగ్, కేవీయన్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్, మోపతయ్య, కొయ్యల శ్రీనివాసులు, జెడ్పిటిసిలు చిక్కుడు అనురాధ, మంత్రియా నాయక్, ప్రతాప్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కట్ట అనంతరెడ్డి,కుంద మల్లికార్జున్, చత్రు నాయక్, ఆయా మండలాల ముఖ్య నేతలు, ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు వేలాదిగా పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కి

(మొదటి పేజీ తరువాయి..)

అయినా కేసీఆర్‌దే. ప్రతి ఇంచు బాగు పడాల్సిందే. ఎక్కడ ధాన్యం పెరిగినా, ఎక్కడ పది మంది ముఖాలు తెల్లవడ్డ నాకు గర్వమే కదా..? రాష్ట్ర నాయకత్వానికి ఉండాల్సిన సోయి కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ పార్టీ. అట్ల అని పక్షపాతం వహించలేదు. దళితబంధు ద్వారా మీరు సత్యాన్ని గమనించాలి. రాష్ట్రమంతా అమలు చేస్తున్నాం. ఒక మండలంలో అన్ని కుటుంబాలకు ఇస్తే వచ్చే ఫలితం ఎలా ఉంటది అని చెప్పి ప్రయోగాత్మకంగా నాలుగు మండలాలు తీసుకున్నాం. ఇక్కడ భట్టి విక్రమార్క ఉన్నడు. ఆయన కాంగ్రెస్ అని పక్షపాతం పట్టలేదు. చింతకాని నుంచి నాకు ఎవరూ దరఖాస్తు పెట్టలేదు. భట్టి నన్ను అడగలేదు. దాని కోసం ధర్నా చేయలేదు. నన్నెవరూ డిమాండ్ చేయుకున్నా నాకు నేను రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలు తీసుకున్న. దాంట్లో చింతకాని ఒకటి. 400కు పైగా ఇండ్లు ఉంటే అందరికి ఈ కార్యక్రమం అమలు చేశాం. మధిరలో దళిత జనాభా ఎక్కువ. దళిత సమాజం, మేధావులు దళిత బిడ్డలు, అక్కాచెల్లెళ్లు ఈ విషయాన్ని దృష్టి పెట్టి ఆలోచన చేయాలి. 50 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో దళిత బంధు లాంటి ప్రోగ్రాం పెట్టి ఉంటే ఇంతకాలం దళితుల దరిద్రం ఇట్లనే ఉండేదా? దళిత సమాజం దోపిడికి గురైన సమాజం. తరతరాలుగా అణచివేయబడ్డ సమాజం. వెలివాడలలో నివసించిన సమాజం. వాళ్లు సాటి మనషులు కారా..? వాళ్లు పైకి రాకూడదా..? వాళ్లు మనలాగా తయారు కాకూడదా..? ఎంతకాలం దళితుల దరిద్రం ఉంటదో.. ఈ దేశం ముఖం మీద ఒక మచ్చనే ఉంటది తప్ప ఈ దేశానికి క్షేమం కాదు. అది పోవాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో దళితుల మీద భయంకరమైన దాడులు. మోదీ రాష్ట్రంలో కూడా దాడులు. భయంకరమైన దాడులు మనం అసలు భరించలేం. అతి తీవ్రమైన వివక్ష. ఇది పోవాలి. తెలంగాణ దళిత బంధు భారతదేశ దళితజాతికి ఒక మార్గదర్శనం చేయాలని పెట్టుకున్నాం. ఒకటే రోజు అందరికీ ఇవ్వలేకపోయినా, కనీసం దఫదఫాలుగా అయినా సరే వారి పేదరికం పోవాలి. దళిత యువకులు, యువతుల్లో వజ్రాలు, రత్నాలు ఉన్నాయి. వాళ్లకు అవకాశం లేక ఉంటున్నారు. ఉట్టిగ పదిలక్షలు ఇచ్చి ఊరుకోవడం లేదు. దళితబంధులో మేం జేసింది ఏందంటే రిజర్వేషన్లు పెట్టినం. వైన్, బార్ షాపులు బాగా డబ్బులు సమకూర్చే వ్యాపారం. ఒక్క దళితుడికి అన్న ఉండేన ఈ రాష్ట్రంలో. రిజర్వేషన్లు పెట్టి 260 మందికి ఇచ్చాం. మెడికల్ షాపుల్లు, ఫర్టిలైజర్ షాపుల్లో రిజర్వేషన్లు పెట్టినం. ఎవ్వళ్లు ఇవన్నీ నాకు చెప్పలేదు. ఇవన్నీ నాకంతట నాకు పెట్టుకున్న ప్రోగ్రాం. చింతకాని మండలం ఇవాళ బాగుపడ్డది. మరి దళితబిడ్డలు మళ్లా కాంగ్రెస్‌కు ఎందుకు గుద్దాలి ఓటు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? నేను వాస్తవం చెబుతున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు.

**దళితవర్గం భట్టికి ఓటెయ్యొద్దు: సీఎం కేసీఆర్**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు. ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టింద్రు. కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్చుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లెట్ల పోతనో.. అట్ల ఊడ్చుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే దంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. మీరు కమల్ రాజ్‌ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే 50ఏళ్లు వెనక్కి

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో డిసెంబర్ 3 తర్వాత అసైన్డ్ భూములు కలిగిన రైతులకు హక్కులు కల్పిస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి 11 సార్లు ఛాన్స్ ఇస్తే.. 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావగొట్టారని దుయ్యబట్టారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి.. కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ఎద్దు తెలియదు – వ్యవసాయం తెలియదని కేటీఆర్ మండిపడ్డారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నారని.. ధరణి తీసేసి పట్వారీ వ్యవస్థ తెస్తామని భట్టి విక్రమార్క చెబుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల వ్యవహారం కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా ఉంటదని ఎద్దేవా చేసారు. ఈ క్రమంలోనే దుబ్బాకలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. తట్టెడు మట్టి కూడా వేసి అభివృద్ధి చేయలేని ఆయనకు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పొరపాటు చేస్తే 50 ఏళ్లు వెనక్కి పోతామని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్తారని.. చీకటి రోజులు తెస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 3 తర్వాత 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడ బిడ్డకు సౌభాగ్య లక్ష్మి కింద నెలకు రూ.3000 ఇస్తామని కేటీఆర్ తెలిపారు. దశల వారీగా ఆసరా పింఛన్ రూ.5 వేలకు పెంచుతామన్నారు. జనవరి నెల నుంచి కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్‌లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇవన్నీ జరగాలంటే అందరం ఒక్కటై.. దిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎదుర్కోలేక.. కాంగ్రెస్ కార్యకర్త ఒకరు కొత్త ప్రభాకర్‌ను కత్తితో పొడిచారన్న కేటీఆర్.. ఓటు పోటుతో కాంగ్రెస్, బీజేపీలను పొడిచి పొడిచి ఓడగొట్టాలన్నారు. ప్రజలు ఆగమాగం కావొద్దని.. ప్రభాకర్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 3న దుబ్బాకలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని సూచించారు. హరీశ్‌రావు, తాను కలిసి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని.. కావాల్సిన ప్రతి పని చేస్తామని హామీ ఇచ్చారు. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుంది. డిసెంబర్ 3 తర్వాత అసైన్డ్ భూములు కలిగిన రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తాం. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు తప్ప నాణ్యమైన కరెంటు ఇచ్చిన దాఖలాలు లేవు. హస్తం పార్టీకి 11 సార్లు అవకాశం ఇస్తే 55 ఏళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది. దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపీకి అవకాశం ఇస్తే తట్టెడు మట్టి కూడా వేయలేదు. మళ్లీ వేరే పార్టీకి అవకాశం ఇస్తే మోసపోతాం. కొత్త ప్రభాకర్‌రెడ్డికి నేను, హరీశ్‌రావు మద్దతుగా నిలిచి స్థానిక సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమవ్వుడు ఖాయం

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్థిక శాఖల మంత్రి హరీశ్ రావు ఇవాళ హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్?, టీడీపీ పాలనలో హుస్నాబాద్? అభివృద్ధి చెందలేదని మంత్రి హరీశ్?రావు అన్నారు. హుస్నాబాద్?లో రోడ్? షోలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్? పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్?ఎస్? పాలనలోనే నియోజకవర్గ ? అభివృద్ధి జరిగిందని తెలిపారు. కోహెడ మండలంలోని అన్ని గ్రామాలకు భవనాలు మంజూరు చేశామని వెల్లడించారు. కేసీఆర్? వచ్చాక ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు వచ్చాయన్న మంత్రి.. సర్పంచ్?లు, ఎంపీటీసీలకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. కరోనా వచ్చినప్పుడు నియోజకవర్గ కాంగ్రెస్? నేతలు ఎక్కడికి వెళ్లారంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్? నేతలను నమ్మితే మోసపోవడం ఖాయమని రాష్ట్ర మంత్రి హరీశ్ ?రావు వ్యాఖ్యానించారు. హస్తం నాయకులు ప్రకటించిన మేనిఫెస్టో కంటే బీఆర్?ఎస్? మేనిఫెస్టో చాలా నయమని చెప్పారు. తమ ప్రభుత్వం 24 గంటల కరెంట్? ఇస్తుంటే.. రేవంత్? రెడ్డి మాత్రం కేవలం 3 గంటలు సరిపోతుందంటున్నారని హరీశ్ ?రావు మండిపడ్డారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నాం. రైతుబంధు పెట్టి దుబారా ఖర్చు చేస్తున్నారని ఉత్తమ్ అంటున్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు జీరో అవుతుంది. బీఆర్ఎస్? గెలిస్తేనే రైతుబంధు డబ్బులు వస్తాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వబోతున్నాం. రాష్ట్రంలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా ఇవ్వబోతున్నాం. బీఆర్?ఎస్? గెలిచిన వెంటనే జనవరి నుంచి సన్న బియ్యం ఇస్తామని అన్నారు. కేసీఆర్? అంటే రాష్ట్ర ప్రజలకు నమ్మకమని.. మంత్రి హరీశ్ ?రావు అన్నారు. కేసీఆర్? పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత బీఆర్?ఎస్?దే అని.. గీత, నేత కార్మికులకు పింఛన్? ఇస్తున్నామని చెప్పారు. అధికారం కోసం కాంగ్రెస్? నేతలు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్?లో మూడు దిక్కులా అభివృద్ధి అవుతుందని.. కోహెడ ప్రతి గల్లీకి సీసీ రోడ్లు వేయించామని .. హుస్నాబాద్?లో 100 పడకల గది నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ వాళ్లు కరెంటు మీటరు పెట్టి ఇంటికి బిల్లు ఇవ్వమంటున్నారని.. కాంగ్రెస్? నాయకులు మూడు గంటల కరెంటు చాలు అంటున్నారని మండిపడ్డారు.

# తొమ్మిదేళ్ల పాలనలో వేలకోట్ల అప్పులు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణలో పర్యటించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆమె అక్కడ ఏర్పాటు చేసిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లోటు బడ్జెట్‌కు తీసుకువచ్చిందన్నారు. 2014లో రాష్ట్రం విభజన సమయంలో తెలంగాణలో ధనిక రాష్ట్రమని, తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని వేలకోట్ల అప్పుల పాలు చేశాడని తెలిపారు. రాబోయే తరాల మీద భారం మోపేలా కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన ఉందన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్‌దని మండిపడ్డారు. తెలంగాణ అవశ్యకతకు సంబంధించిన నీళ్లు, నిధులు నియమాకాలు ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదని ఆమె చెప్పారు. వేలకోట్లు అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా సరిగా పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత అధ్వానంగా ఉందని, ఫిల్లర్లు కుంగిపోవడం మామూలు విషయం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశాడని పేర్కొన్నారు. తాటికొండ రాజయ్యను ఉప ముఖ్యమంత్రిని చేసి ఆరు నెలల్లోనే ఆ పదవి నుంచి తొలగించారన్నారు. కేసీఆర్ ప్రజలు గురించి కాకుండా కేవలం కుటుంబం గురించే ఆలోచిస్తున్నారని నిర్మలా సీతారామన్ ఆరోపించారు.

# అసెంబ్లీ పోరుకు సర్వం సిద్ధం



(మొదటి పేజీ తరువాయి..)

14 లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఎన్నికల సంఘం అధికారులు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన జిల్లాల్లో ఒక్కొటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

49 ఓట్ల లెక్కింపు కేంద్రాల వివరాలు

ముషీరాబాద్ ఏవీ కళాశాల, దోమల్ గూడ.

మలక్‌పేట ఇండోర్ స్టేడియం, అంబర్ పేట, రెడ్డి ఉమెన్స్ కళాశాల, నారాయణగూడ,

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసుఫ్ గూడ.

సనత్ నగర్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఓయూ క్యాంపస్.

నాంపల్లి జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్, మాసబ్ ట్యాంక్.

కార్వాన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మాసబ్ ట్యాంక్.

గోషామహల్ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి.

చార్మినార్ కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల, నాంపల్లి.

చాంద్రాయణగుట్ట నిజాం కళాశాల, బషీర్ బాగ్.

యాకత్ పురా సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయ, నాంపల్లి.

బహదూర్ పురా అరోరా కళాశాల, బండ్లగూడ.

సికింద్రాబాద్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్, ఓయూ.

కంటోన్మెంట్ వెస్లీ కళాశాల, సికింద్రాబాద్.

రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు:

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల ఎక్కింపు సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎల్బీనగర్ నియోజకవర్గ లెక్కింపు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, రాజేంద్ర నగర్, చేవెళ్ల, షాద్ నగర్ నియోజకవర్గాల కౌటింగ్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు సంబంధించి బాలయోగి స్టేడియం, గచ్చిబౌలిలో ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఇక తెలంగాణ వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా, డిసెంబర్ 3వ తేదీన కౌటింగ్ చేపట్టేందుకు ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో ఎన్నికలు ఈ నెల 30న జరగనుండటంతో పోలింగ్‌కు ఈసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక తొలిసారి ఈ ఎన్నికల్లో వృద్ధులు, వికలాంగులు, నడవలేని వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా ఇవాళ ఇంటింటి ఓటింగ్‌లో భాగంగా సీనియర్ సిటిజన్స్ ఓటు వేశారు. ఇక, ఇంటి నుంచే ఓటు వేసేందుకు ముందుగా ఫామ్ డి-12 సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. దీని ద్వారా ఎన్నికల అధికారి వారికి ఓటు వేసేందుకు పర్మిషన్ ఇస్తారు. అయితే, తెలంగాణలో 28,057 మందికి ఇంటి దగ్గర నుంచి ఓటు వేసేందుకు ఈసీ అధికారులు అనుమతించగా ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. అయితే, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల పరిశీలకుడి సమక్షంలో వయోవృద్ధులు ఇంటి నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేశాక వాటిని పోలింగ్ సిబ్బంది సేకరించి తీసుకుని వెళ్తున్నారు. ముందుగా సమాచారం అందించి ఓటు వేయించేందుకు పోలింగ్ సిబ్బంది ఇళ్లకు చేరుకుంటున్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది అని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. కాగా, తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై సీఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. బీఆర్కే భవన్ లో వీడియో కాన్ఫరెన్స్ లో సీఈఓ వికాస్ రాజ్, అడిషనల్ సీఈఓలు లోకేష్, సర్ఫరాజ్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న వృద్ధుల, వికలాంగుల పోస్టల్ ఓటింగ్ పై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో నవంబర్ 30న జరుగనున్న పోలింగ్ పై ప్రధానంగా చర్చించారు.

# భట్టి విక్రమార్క ఏం చేసిండని ఓట్లు అడుగున్నడు

- కాంగ్రెస్ పాలనలో ఎన్ని కష్టాలు పడ్డామో మర్చిపోవద్దు
- బిఆర్ఎస్ పాలనలో రైతులు ఎంతో బాగు
- మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి : సిఎం కెసిఆర్

(నేటి ఫోకస్ న్యూస్-మధిర,నవంబర్21)

దళిత బిడ్డలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దు.. మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏం లేదు అని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఇంచు అయినా కేసీఆర్‌దే. ప్రతి ఇంచు బాగు పడాల్సిందే అని స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని లింగాల కమల్ రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు. మధిర చైతన్యవంతమైన ప్రాంతం.. మీరంతా ఆలోచించాలి. గతంలో మధిరలో బీఆర్ఎస్ పార్టీని రెండు సార్లు గెలిపించలేదు. అయినా మీ మీద అలగలేదు. ఎందుకంటే ఈ మధిర నాది. తెలం గాణ రాష్ట్రంలో ఏ ఇంచు అయినా కేసీఆర్‌దే. ప్రతి ఇంచు బాగు పడాల్సిందే. ఎక్కడ ధాన్యం పెరిగినా, ఎక్కడ పది మంది ముఖాలు తెల్లవడ్డ నాకు గర్వమే కదా..? రాష్ట్ర నాయకత్వానికి ఉండాల్సిన సోయి కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ పార్టీ. అట్ల అని పక్షపాతం వహించలేదు. దళితబంధు ద్వారా మీరు సత్యాన్ని గమనించాలి. రాష్ట్రమంతా అమలు చేస్తున్నాం. ఒక మండలంలో అన్ని కుటుంబాలకు ఇస్తే వచ్చే ఫలితం ఎలా ఉంటది అని చెప్పి ప్రయోగత్మకంగా నాలుగు మండలాలు తీసుకున్నాం. ఇక్కడ భట్టి విక్రమార్క ఉన్నడు. ఆయన కాంగ్రెస్ అని పక్షపాతం పట్టలేదు. చింతకాని నుంచి నాకు ఎవరూ దరఖాస్తు పెట్టలేదు. భట్టి నన్ను అడగలేదు. దాని కోసం ధర్నా చేయలేదు. నన్నెవరూ డిమాండ్ చేయకున్నా నాకు నేను రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలు తీసుకున్న. దాంట్లో చింతకాని ఒకటి. 400కు పైగా ఇండ్లు ఉంటే అందరికి ఈ కార్యక్రమం అమలు చేశాం. మధిరలో దళిత జనాభా ఎక్కువ. దళిత సమాజం, మేధావులు దళిత బిడ్డలు, అక్కాచెల్లెళ్లు ఈ విషయాన్ని దృష్టి పెట్టి ఆలోచన చేయాలి. 50 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో దళిత బంధు లాంటి ప్రోగ్రాం పెట్టి ఉంటే ఇంతకాలం దళితుల దరిద్రం ఇట్లనే ఉండేదా? దళిత సమాజం దోపిడికి గురైన సమాజం. తరతరాలుగా అణచివేయబడ్డ సమాజం. వెలివాడలలో నివసించిన సమాజం. వాళ్లు సాటి మనషులు కారా..? వాళ్లు పైకి రాకూడదా..? వాళ్లు మనలాగా తయారు కాకూడదా..? ఎంతకాలం దళితుల దరిద్రం ఉంటదో.. ఈ దేశం ముఖం మీద ఒక మచ్చనే ఉంటది తప్ప ఈ దేశానికి క్షేమం కాదు. అది పోవాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో దళితుల మీద భయంకరమైన దాడులు. మోదీ రాష్ట్రంలో కూడా దాడులు. భయంకరమైన దాడులు మనం అసలు భరించలేం. అతి తీవ్రమైన వివక్ష. ఇది పోవాలి. తెలంగాణ దళిత బంధు భారతదేశ దళితజాతికి ఒక మార్గదర్శనం చేయాలని పెట్టుకున్నాం. ఒకటే రోజు అందరికీ ఇవ్వలేకపోయినా, కనీసం దఫదఫాలుగా అయినా సరే వారి పేదరికం పోవాలి. దళిత యువకులు, యువతుల్లో వజ్రాలు, రత్నాలు ఉన్నాయి. వాళ్లకు అవకాశం లేక ఉంటున్నారు. ఉట్టిగ పదిలక్షలు ఇచ్చి ఊరుకోవడం లేదు. దళితబంధులో మేం జేసింది ఏందంటే రిజర్వేషన్లు పెట్టినం.



వైన్, బార్ షాపులు బాగా డబ్బులు సమకూర్చే వ్యాపారం. ఒక్క దళితుడికి అన్న ఉండేన ఈ రాష్ట్రంలో. రిజర్వేషన్లు పెట్టి 260 మందికి ఇచ్చాం. మెడికల్ షాపుల్లు, ఫర్టిలైజర్ షాపుల్లో రిజర్వేషన్లు పెట్టినం. ఎవ్వళ్లు ఇవన్నీ నాకు చెప్పలేదు. ఇవన్నీ నాకంతట నాకు పెట్టుకున్న ప్రోగ్రాం. చింతకాని మండలం ఇవాళ బాగుపడ్డది. మరి దళితబిడ్డలు మళ్లా కాంగ్రెస్‌కు ఎందుకు గుద్దాలి ఓటు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? నేను వాస్తవం చెబుతున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ అన్నం పెడితే.. కాంగ్రెస్ సున్నం పెట్టిది



(నేటి ఫోకస్ న్యూస్-సూర్యాపేట,నవంబర్21)

తెలంగాణ ప్రజలకు అన్నం పెట్టింది కేసీఆర్ అయితే..సున్నం పెట్టేది కాంగ్రెస్ అని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు మండలం తుమ్మల పెన్ పహాడ్, కోట పహాడ్, శెట్టిగుడెం, జొట్య తండా, అశ్లా తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కారు గుర్తుకు వేసిన ఓటు రైతుల బీడు భూములను సస్యశ్యామలం చేసింది అన్నారు. 25 ఏండ్లు దామోదర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. దామోదర్ రెడ్డి మా గ్రామానికి ఈ పని చేసిండని చెప్పే దమ్ము ఏ గ్రామ కాంగ్రెస్ నాయకుడికైనా ఉందా? అంటూ సవాల్ విసిరారు. విస్నూర్ రామచంద్ర రెడ్డి వారసుడు దామోదర్ రెడ్డి అయితే నేను బి.ఎన్, ధర్మ భిక్షం వారసుడినని పేర్కొన్నారు. ఆయనకు చేతనైతే అభివృద్ధిలో పోటీపడాలన్నారు. సూర్యాపేటలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించే బాధ్యత నాదే అన్నారు. ఆశీర్వదించండి మీ ఇంటి వాడిగా సేవ చేస్తానని విజ్ఞప్తి చేశారు. మంత్రి ప్రచారం సందర్భంగా కోటపహాడ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కందాల ఆనంద్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు జానయ్య , రమేష్, లింగయ్య, లతీఫ్, సురే ష్, మల్లయ్య, గణేశ్, గంగయ్య, లక్ష్మారెడ్డితో పాటు యూత్ అధ్యక్షుడు వెంకటేష్‌తో పాటు పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోతో పేదలకు మేలు : నిరంజన్‌రెడ్డి



(నేటి ఫోకస్ న్యూస్-వనపర్తి,నవంబర్21)

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని, మ్యాని ఫెస్టోను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో పెబ్బేరు మం డలం పాతపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ, కాంగ్రెస్ యువకులు, బుద్దారం మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఎంపీటీసీ విష్ణు, సర్పంచ్ నీలకంఠ ఆధ్వర్యంలో 20 మంది, చెన్న రాములు ఆధ్వర్యంలో అం జనగిరి, జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా కేంద్రం లోని హరిజన వాడలో టీడీపీ సీనియర్ నాయ కుడు గంధం బాలపీరుతో పాటు 100 మంది నాయకులు వేరువేరుగా మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మేలు జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలి పించాలన్నారు. పాత, కొత్త నాయకులు అందరు కలిసి కట్టుగా పని చేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక ప్రజాప్ర తినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజల బాగోగులు ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం : గంగుల

(నేటి ఫోకస్ న్యూస్-కరీంనగర్,నవంబర్21)

ఎంపీ బండి సజయ్ ఏనాడూ కరీంనగర్, తెలంగాణ ప్రజల బాగోగులను పట్టించుకోలేదని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చుపెట్టి, కులాల కుంపట్లు రాజేసి రాజకీయం పబ్బం గడుపుకోవాలని చూడటం హేయమన్నారు. ఇలాం వ్యక్తులకు తెలంగాణ రాజకీయాల్లో చోటులేదని చెప్పారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో కలిసి మంత్రి గంగుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరీంనగర్ స్మార్ట్ సిటీ పను లను 2018 నాటికే పూర్తిచేశామని, అయినా 2019లో ఎంపీగా గెలిచిన సంజయ్ తానే స్మార్ట్ సిటీ సాధించానని చెప్పుకోవడం ఆయన రాజకీయ అవివేకానికి, స్వార్థానికి నిదర్శనమన్నారు. కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య



నాయుడు మోకాలడ్డినా సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని చెప్పారు. నాడు ఎంపీగా ఉన్న వినోద్, తనను పిలిచి స్మార్ట్ సిటీ పనులను అప్పగించారని తెలిపారు. అప్పుడు ఇదే కార్పోరేషన్‌లో కార్పోరేటర్‌గా ఉన్న బండి సంజయ్‌ని స్మార్ట్ సిటీ సాధన కోసం పోరాడుదామంటే రాకుండా పారిపోయారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులకు ఈ నెల 30న తమ అమూల్యమైన ఓటుతో తగిన సమాధానం చెప్పాలన్నారు.

## బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ ఇంట్లో ఈడీ, ఐటీ సోదాలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్21)

బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ ఇంట్లో ఈడీ, ఐటీ సోదాలు జరగుతున్నాయి. ఉదయం 6 గంటల నుంచి ఈ సోదాలు కొనసా గుతున్నాయి. ఉదయం ఆయన సోదరుడు మాజీ ఎంపీ, చెన్నూ రు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ నివాసంలో కూడా ఈడీ, ఐటీ సోదాలు నిర్వహించింది. ఏకకాలంలో సోద రులిద్దరిపై సోదాలు నిర్వహించడం కలకలం రేపుతోంది. వివేక్ నివాసంలో దాదాపు నాలు గున్నర గంటల పాటు సోదాలు జరిగాయి. ఈ నెల 13న ఫ్రీజ్ చేసిన రూ.8 కోట్ల నగదుపై ఐటీ ఆరా తీసింది. అయితే వివేక్ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఈడీ అధికారులు వెళ్లిపోయారు. ఇంట్లో ఎలాంటి డాక్యుమెంట్లు, నగదును కూడా అధికారులు సీజ్ చేయనట్లు తెలు




స్తోంది. అటు మంచిర్యాలలో ఈడీ, ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. అలాగే.. షాదన్ కాలేజ్‌లో పనిచేస్తున్న ఇక్బాల్ అహ్మద్ నివాసంలోనూ ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్12 లో సోదాలు కొనసాగుతున్నాయి. కొమురంభీం జిల్లాలో ఐటీ అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. కాగజ్‌నగర్‌లో పలువురు వ్యాపారవేత్తల ఇళ్లల్లో ఐటీ తనిఖీలు జరుపుతోంది. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ఇంట్లో ఐటీ సోదాలు నిర్వహిస్తోంది.

## బెదిరిస్తే భయపడం : ఈటల

(నేటి ఫోకస్ న్యూస్-సిద్దిపేట,నవంబర్21)

గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మల్లన సాగర్ భూ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ కాలనీలో ఈటెల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బెదిరిస్తే భయపడం.. మేము ఫైటర్లం. ప్రజలకు అండగా ఉంటాం.. కాలికి ముళ్ళు గుచ్చితే పన్నుతో తీస్త. ఎవరైతే మల్లన్న సాగర్ భూ నిర్వాసితులను చెట్టుకొకలను పుట్టకొకలను చేశారో వాళ్ళే నా పై పోటీ చేసే దమ్ము లేక బీజేపోల్లను రానివ్వొద్దు అంటున్నారు. మీకు బాధ ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టండి. ప్రభుత్వ విలువ ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇస్తుంటే మార్కెట్ ధర ప్రకారం ఇవ్వాలని నేను అన్నా నా మాట వినలేదు. భూ నిర్వాతులకు భూములను దూరం చేసి వాళ్ళను అడ్డా మీద కూలీలను చేశారు. దౌర్జన్యాన్ని, పోలీసులను నమ్ముకున్నోల్లు ఎప్పటికీ బాగుపదరు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి నాలుగు



సిలిండర్‌లు ఉచితంగా అధిస్తాం. అదే విధంగా కళ్యాణ లక్ష్మి లక్ష నుంచి రెండు లక్షలకు పెంచుతాం. రూ.2100 ఉన్న వడ్లకి రూ.3100లకు పెంచుతూ మొత్తం ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తాం" అని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.



## కెసిఆర్ పాలనలో ఆంధ్రావాళ్లు కూడా ఫిదా : లింగాల కమలారాజ్

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్21)

సీఎం కేసీఆర్ సుపరిపాలన చూసి ఆంధ్ర సరిహద్దు గ్రామాల ప్రజలు తాము కూడా తెలంగాణలో ఉంటే బాగుండునని కోరుకుంటున్నారని జెడ్పీ చైర్మన్, మధిం బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ అన్నారు. మంగళవారం మధిరలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. దళితబంధు పథకాన్ని ఇక్కడ నుంచే ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అడగకపోయినా సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి వంద పడకల దవాఖానను మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ మధిరను మున్సిపాలిటీ చేసి గాలికి వదిలేస్తే సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్యారంటీ పథకాలపై ఓపెన్ ఛాలెంజ్‌కు సిద్ధమా


(నేటి ఫోకస్ న్యూస్-నిజామాబాద్,నవంబర్21)

కర్ణాటకలో అమలు చేస్తున్న గ్యారెంటీలపై ఓపెన్ ఛాలెంజ్‌కు బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి సిద్ధమా అని కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ సవాల్ విసిరారు. మంగళవారం మీడియాతో కర్ణాటక ఎమ్మెల్యే మాట్లాడుతూ "రేపు (బుధవారం) వేల్పూర్ చౌరస్తాకు 12 గంటలకు వస్తా నీవు రా కర్ణాటక గ్యారెంటీలపై చర్చిద్దాం. బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో అబద్ధలు ప్రచారం చేస్తున్నారు. కర్ణాటకలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలు అమలు చేస్తున్నాం. ప్రతి ఒక్క గ్యారెంటీ పథకాన్ని అమలు చేస్తున్నాం. 50 వేల కోట్లతో గ్యారెంటీల అమలు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాము. కారులో వెళదామ కర్ణాటకకి విమానంలో వెళదామ ఖర్చు అంత నాదే మీ భద్రకు నాదే బాధ్యత రండి మీ కార్యకర్తలను తీసుకొని. ఏ ఊరికి వెల్దామో చెప్పు అక్కడ మేము ఇచ్చిన గ్యారెంటీలో అమలు చేస్తున్నామో లేదో నిరూపిస్తా. అక్కడ గ్యారెంటీలు అమలు చేస్తున్నట్లు ఉంటే మీరు వచ్చి ఇక్కడి ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఓడిపోతున్నాం అని తెలిసి అబద్దాలు చెప్పడం కరెక్ట్ కాదు ప్రశాంత్ రెడ్డి. ఈ ఛాలెంజ్‌కు సిద్ధమా ప్రశాంత్ రెడ్డి రేపు 12 గంటలకు వేల్పూర్ చౌరస్తా కి రా. కాంగ్రెస్ సోనియా గాంధీ (రానీనితిజీ ఉజీనిటప్త్రతి) తెలంగాణ ఇస్తే మీరు అధికారం అనుభవిస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలపై తెలంగాణ వస్తే. ఆ కుటుంబంలో ఎందరికి ఎమ్మెల్యే టికెట్ పదవులు ఇచ్చారో తెలపాలి" ప్రదీప్ ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## కెటిఆర్‌పై ఫిర్యాదు.. చర్యలకు సిద్ధం

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్21)

మంత్రి కేటీఆర్ ప్రచార తీరుపై ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ భవనాల్లో కేటీఆర్ ఇంటర్వ్యూలు, న్యూస్ పేపర్‌లో తప్పుడు ప్రకటన ఇవ్వడంపై కాంగ్రెస్ కంప్లైంట్ చేసింది. మూడు రోజుల పాటు కేటీఆర్‌ను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ భవనం (టిహబ్)లో విద్యార్థులు, యువతతో కేటీఆర్ మీటింగ్ పెట్టి ప్రచారం చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల ప్రచారం చేయడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఫిర్యాదులో కాంగ్రెస్ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రావును కాంగ్రెస్ బృందం కలిసింది. కాంగ్రెస్ కంప్లైంట్ నేపథ్యంలో కేటీఆర్‌పై చర్యలకు తీసుకునేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



## ఆస్తులన్నీప్రజలకు పంచేందుకు సిద్ధమా : బండి సంజయ్

(నేటి ఫోకస్ న్యూస్-కరీంనగర్,నవంబర్21)

మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గంగులను ఎందుకు గెలిపించాలని ప్రశ్నల వర్షం కురిపించారు. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామని.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు. "గంగుల? నిన్నెందుకు గెలిపించాలి. రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చావా? బీసీ మంత్రివి? ఎంత మందికి బీసీ బంధు ఇచ్చినవ్? వడ్ల మంత్రివి? తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటావా? పంట నష్టపోతే పరిహారం ఎందుకివ్వలేదు? 15 ఏళ్లుగా ఎమ్మెల్యేవి.. పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు? సిగ్గు లేకుండా పేదల ఇండ్లను కూల్చివేయిస్తావా? ఎంపీగా కరీంనగర్ అభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులివిగో.. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామా?.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా?" అంటూ బీజేపీ నేత ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. వరికి మద్దతు ధర రూ.3100 ఇస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## కెసిఆర్ ధన బలాన్ని, ప్రజా బలానికి మధ్య పోరు : పొంగులేటి

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్21)

కేసీఅర్ ధన బలానికి.. ప్రజా బలానికి మధ్య జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నేడు ఆయన చర్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులు మోస పోయారన్నారు. కరెంట్ విషయంలో కేసీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు చూపిస్తున్నాయన్నారు. భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.



# ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు..: మమ్ముట్టి

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి. ఈ స్టార్ హీరో నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి . మలయాళ లాంగ్వేజ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఏవనీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నవంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో మమ్ముట్టి అండ్ జ్యోతిక టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఫుల్ బిజీగా ఉంది మమ్ముట్టి టీం. ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ విషయం చెప్పాడు మమ్ముట్టి. లోకేశ్‌కనగరాజ్- రజినీకాంత్ సినిమా కోసం మీకు కాల్ వచ్చిందని విన్నాం.. ఇది నిజమేనా..? అని అడిగాడు యాంకర్. దీనిపై మమ్ముట్టి స్పందిస్తూ.. అవును నేను విన్నా. ఈ వార్తలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చాడు. మమ్ముట్టి ఒఅజ (లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్) లో కనిపిస్తారా..? అని ప్రశ్నించగా.. నాకు మలయాళం సినిమా సరిపోదా..? వాళ్లు (లోకేశ్‌కనగరాజ్- రజినీకాంత్ టీం) కాల్ చేయనీయండి.. అప్పుడు ఆలోచిద్దామంటూ చెప్పుకొచ్చాడు మమ్ముట్టి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మమ్ముట్టి ఈ ఏడాది పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ తో తెలుగు ప్రేక్షకులను పలుకరించాడు మమ్ముట్టి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫెయిల్యూర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి ప్రస్తుతం హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో రాహుల్ శశీంద్రన్ డైరెక్షన్‌లో భ్రమయుగం చిత్రంలో నటిస్తున్నాడు. దీంతోపాటు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూక (ఃజీళినీనీఎజీ)లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. మరోవైపు మహి వీ రాఘవ్ డైరెక్షన్‌లో యాత్ర సీక్వెల్ యాత్ర 2లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ కొనసాగుతోంది.



# హ్యాపీ మూడ్‌లో నాని, మృణాల్

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హాయ్ నాన్న. తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో నాని 30గా వస్తోన్న ఈ చిత్రానికి శౌర్యువ్ (డెబ్యూ డైరెక్టర్) దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ బ్యూటీ మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని టీం ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. తాజాగా హాయ్ నాన్న ట్రైలర్ అప్‌డేట్ అందించి మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నారు మేకర్స్. ప్రేమ ప్రతిబింబం మ్యాజిక్ చూసేందుకు మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. నవంబర్ 24న విరాజ్, యష్నా ప్రపంచాన్ని చూసేందుకు కిటికీ తెరుచుకుంటుంది.. అంటూ ట్రైలర్ లాంఛింగ్ అప్‌డేట్ అందించి అందరినీ ఫుల్ ఖుషీ చేస్తున్నారు. మృణాళ్ ఠాకూర్, నాని హ్యాపీ మూడ్‌లో చిల్ అవుట్ అవుతున్న ట్రైలర్ అప్‌డేట్ లుక్ ఇప్పుడు నెటిజన్లను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఇప్పటికే హాయ్ నాన్న నుంచి విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్, గ్లింప్స్ వీడియో, సాంగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతూ.. సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. హాయ్ నాన్న నుంచి లాంఛ్ చేసిన సమయమా సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. మ్యూజిక్ లవర్స్‌ను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు.



# మేం చాలా కష్టపడ్డాం..

'అందరికీ నచ్చే సినిమా చేయడానికి మేమంతా ఎంతో కష్టపడ్డాం. ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా అందరినీ మెప్పిస్తుందని నా నమ్మకం' అన్నారు పంజా వైష్ణవ్ తేజ్. ఆయన కథానాయ కుడిగా నటించిన చిత్రం 'ఆదికేశవ'. శ్రీలీల కథానాయిక. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఎస్.నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైష్ణవ్‌తేజ్ మాట్లాడారు. యాక్షన్, ఎమోషన్స్, కామెడీ అన్నీ ఉన్న సినిమా ఇదని, ఈ ఏడాది విడుదలైన వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి సినిమాల తర్వాత వస్తున్న పర్‌ఫెక్ట్ మాస్ సినిమా ఇదని, ఈ నెల 24న గ్రాండ్‌గా చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాత నాగవంశీ అన్నారు. రాధిక, జోజు జార్జ్, అపర్ణాదాస్, సుదర్శన్ నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్. కెమెరా: డడ్లీ, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

# గ్లామర్ డోస్ పెంచిన నేహా శర్మ..

నెట్టింట ఎప్పటికప్పుడు గ్లామర్ డోస్ పెంచేస్తూ.. కుర్రకారుకు నిద్రపట్టకుండా చేసే భామలకు ఇండస్ట్రీలో కొదవేమీ లేదు. ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బీహారీ బ్యూటీ నేహా శర్మ. రామ్ చరణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. ఎంట్రీతోనే తన అందాలతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మంచి బ్రేక్ అందుకున్న ఈ భామ వరుణ్ సందేశ్ 'కుర్రాడు' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తెలుగు సినిమాలకు దూరమైపోయింది. అయితే తన ఫాలోవర్లు, టాలీవుడ్ మూవీ లవర్స్‌ను నిరాశపర్చకుండా సోషల్ మీడియా ద్వారా పలుకరిస్తూ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈ భామ నేడు పుట్టినరోజు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా అభిమానులు, ఫాలోవర్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బర్త్ డే సందర్భంగా నేహా శర్మ బ్లూ బీచ్ వేర్‌లో తీసుకున్న సెల్ఫీ వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఎప్పుడూ ఏదో ఒక హాట్ వీడియోతో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తూనే ఉంటుంది నేహా శర్మ . నేహా శర్మ చల్లటి వాతావరణంలో రెడ్ స్విమ్ షూట్‌లో హాట్ హాట్ లుక్‌లో మెస్మరైజ్ చేస్తూ.. చల్ల చల్లని ఐస్‌లోకి దిగి ఐస్ బకెట్ ఛాలెంజ్‌లో పాల్గొన్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. నేహా శర్మ ఈ ఏడాది సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా కొత్త సినిమా అప్‌డేట్ రావాల్సి ఉంది.

